# అతడి పేరు మనిషి



**మహేంద్ర**

వర్షం అవిరామంగా కురుస్తోంది బంగళాముందు వరండాలో నిలబడి వర్షధారల్లో తడుస్తూ స్పష్టాస్పష్టంగా కన్పిస్తున్న ప్రకృతివైపు చూస్తూ వుంది మిస్ సుధా చక్రవర్తి

మహల్ గ్రామం చుట్టూ వున్న కొండలపై మబ్బులు బద్ధకంగా దొర్లిపోతున్నాయి వర్షం మూలంగా పొలం పనులకు అంతరాయం కల్గడంతో గ్రామంలోని రైతులందరూ ఇండ్ల వసారాల్లోనూ, చూర్లక్రింద దిన్నెలపై కూర్చొని భార్యాపిల్లలతో కులాసాకబుర్లు చెప్పుకుంటున్నారు

బంగళాముందు పోతున్న తారురోడ్డులో ప్రవహిస్తున్న వాననీళ్ళు, మట్టిబాటలోకి తిరిగి కొండవాగులోకి ప్రవహిస్తున్నాయి తారురోడ్డు నుంచీ దక్షిణంగా లంబంగా పోయే మట్టిబాటపైన అరఫర్లాంగు దూరంలో వున్న కుగ్రామం పేరే 'మహల్'. తారురోడ్డుతో మట్టిబాట కలిసేచోట ఆ గ్రామం ప్రెసిడెంటు అధునాతనమైన ఆ బంగ్లా కట్టాడు బంగ్లానూ, గ్రామంనూ కలుపుతూ ప్రెసిడెంటుగారి మామిడితోపు, తోపునానుకుని గ్రామం మొగదలలో పాత మిహిడీ వున్నాయి ఆయన ఆస్తినంతా రక్షిస్తూ బలమైన యినుపకంచె వుంది

సుధ వర్షం చూస్తూ వరండాలో పచార్లు చేస్తూవుంది టేప్‌రికార్డర్‌లోనుంచీ ఏవో హిందీ పాటలు విన్పిస్తున్నాయి

"ఏమైనా నువ్వు యిలా ఒంటరిగా వచ్చేయడం ఏం సబబుగాలేదు తల్లీ ఏదో నీ అదృష్టం బాగుండి కారు చిత్తూరు దగ్గర ఆగిపోబట్టి రాత్రి ఏ హోటల్లోనో ఆగి సురక్షితంగా రాగలిగావు యిదే ఏ ఘాట్ సెక్షన్‌లోనో, మరే రిమోట్ ప్లేస్‌లోనో జరిగుంటే ఏమయ్యేదో నీ కర్థం కాదు" ఉదయం నుంచీ మాధవి సుధనలా మందలించడం ఎనిమిదోసారి

"జరిగినదానికి తానూ బాధపడుతోంది కదవే దాన్నంతటితో వదిలేయ్" అక్కను విసుక్కున్నాడు కృష్ణమూర్తి.

వర్షంలో కొబ్బరిచెట్లు విపరీతంగా వూగుతున్నాయి కొండలు అప్పుడప్పుడూ లీలగా కన్పిస్తూ మాయమౌతున్నాయి సుధ చీరచెంగును తలమీదుగా లాగి చెవులచుట్టూ కప్పుకుంది

సుధ మరీ డల్ అయిపోవడం గమనించిన మాధవి పాతభవంతి నుంచీ పనిమనిషి చేత టిఫనూ, కాఫీలు తెప్పించింది ముగ్గురూ టిఫిన్లు ముగించి కాఫీ తాగుతూ కబుర్లలో పడ్డారు

సుధ తాను డ్రైవింగ్ నేర్చుకున్నప్పుడు చేసిన సాహసాల్ని చెబుతూ తన మామయ్య కొడుకునూ, కూతురునూ నవ్విస్తోంది

వర్షం తగ్గుతూ హెచ్చుతూ కురుస్తూనే వుంది.

ఇంతలో గేటు దగ్గరెవరో తారాడుతుండడం గమనించి ముందుకు నడిచాడు కృష్ణమూర్తి ఆ ఆగంతుకుడెవడో గేట్ తలుపులు త్రోసుకువచ్చి సరాసరి వరండా మెట్లమీదే నిలుచున్నాడు

సుధ వొళ్ళు విరుచుకుని కుర్చీనుంచీ లేస్తున్నదల్లా తనకేసే చూస్తున్న ఆగంతుకునివైపు చూసి నిర్ఘాంతపోయింది.

వర్షంలో ఎంతగా తడవొచ్చునో అంతగానూ తడిసివున్నాడతను. అతని ఉంగరాల జుత్తునుంచీ, కనురెప్పలనుంచీ, వంటికతుక్కుపోయిన బట్టల కొసల్నుంచీ వాననీళ్ళు జలజల రాలుతున్నాయి సంశయమూ, బిడియమూ మిళితమైన నవ్వు అతని ముఖంమీద దోబూచులాడుతోంది

"రాత్రి చిత్తూరులో దీన్ని మరిచిపొయ్యినారు బంగారపు వస్తువుగదా! తొందరపడతావుంటారని మధ్యానమే బయల్దేరినా మధ్దిన ఈ వాన మల్లా పనిచేటుచేసింది" తన చేతిలోని బంగారుగొలుసును సుధచేతికిస్తూ ఆలస్యానికి సంజాయిషీ యిచ్చుకుంటున్నట్టుగా అన్నాడతను

మాధవి అయోమయంగా సుధచేసి చూసింది తొట్రుబాటుతో సుధ ముఖం అంతకంతకూ వివర్ణమవుతూవుంది కృష్ణమూర్తి ఏదో అడగబోయి బలవంతాన ఆపుకున్నాడు

"అదేమరి వస్తున్నప్పుడు కారు ట్రబులిచ్చిందని చెప్పానుగా అప్పుడు యితనూ యింకా కొందరు వెనుకనుంచీ త్రోసారు అప్పుడు పడిపొయ్యుంటుంది" తత్తరపాటును కప్పిపుచ్చుకుంటూ అంది సుధ

"ఐనా నీదే సాహసయాత్రే తల్లీ! గలీవరూ, సిందుబాదూ కూడా నీ అంత కష్టపడి వుండరు" మళ్ళీ పాతపాటే ప్రారంభిస్తున్న మాధవిని త్రోసుకుని, "ఆఁ ఉండు యిప్పుడే వస్తాను" అంటూ ఏదో పనివున్నదానికిమల్లే లోపలకెళ్ళి కాట్‌మీద బోర్లాపడిపోయింది సుధ

'అసలేం జరిగిందని ఇంకొంతసేపట్లో కృష్ణమూర్తి అతణ్ని అడిగేస్తాడు అతని మాట

గడపాలో అన్న సంశయం మినహా ఆమె తన భయ భ్రాంతులనుంచీ పూర్తిగా కోలుకున్నట్టేవుంది.

''మదరాసులో నాయనగారికేం వుద్యోగమో?''

''బిజినెస్ ''

''నెలకు వెయ్యి రూపాయలు జీతమొచ్చునా?''

''బిజినెస్ అంటే వ్యాపారం మాకు స్వంతంగానే మూడు సినిమా థియేటర్లూ, ఒక బట్టల కొట్టూ, రెండు మూడు ఫ్యాక్టరీల్లో షేర్లూ వున్నాయి అవీగాక మా డాడీ బిల్డింగ్ కాంట్రాక్ట్సు చేస్తుంటారు '' వీలయినంతగా విడమరచి చెబుతున్నా తెల్లమొగం వేసుకుని చూస్తున్న అతణ్ణి చూడగానే టక్కున ఆపేసింది సుధ

''అయితే మనకు యింట్లో మనిషికొక కారు వుండేట్టుంది'' ఆశ్చర్యాంబుధి నుంచీ తేరుకుంటూ అన్నాడతను.

''ఊఁ మా యింట్లో వున్నది నేమా, మా మమ్మీ, మా డాడీ ముగ్గురుమేగా నా కొకటి మా డాడీకొకటిగాక మరో జీపుకూడా వుంది'' అంది సుధ

మరో పది నిముషాల్లో వంట పూర్తిచేసి అతడు సుధను భోజనాని కాహ్వానించాడు ''ఏందో మాకు కలిగింది మీకూ బెట్టినాము ఈ పొద్దుటికింత ఎంగిలిబడండి పొద్దన్నే నాష్టా పెసిండెంటు గారింట్లో సేద్దురు'' ఓదార్పుగా అన్నాడతను.

తింటున్న పాత్రలు, పరిసరాలు మినహా వంటేమీ మరీ తీసికట్టుగాలేదు రుచి సంగతలా వుంచి పదార్థాలన్నీ వేడిగా వున్నాయి. బాగా ఆకలయిందేమో కూడాను గబగిబగా అన్నం ముగించింది.

శారీరకంగానూ మానసికంగానూ కూడా అలసిపోయిందేమో సుధ సొమ్మసిల్లినట్టుగా మంచంమీద వాలిపోయింది మాగన్నుగా నిద్ర పట్టినట్టేపట్టి హఠాత్తుగా ఏ రాత్రివేళప్పుడో మెలకువ వచ్చింది అప్పటికి వాన మరీ కుండపోతగా మారిపోయినట్టుంది ఉరుములూ, మెరుపులూ ప్రకృతి నానా భీభత్సంగా వుంది

గుడిసె కప్పు ఈదురగాలికి లేచిపోయేలా వుంది తలుపు వూగీ వూగీ ఏ క్షణాన్నైనా విరిగిపోవడానికి సిద్ధంగా వుంది గోడలపై నీళ్ల చారలుకట్టి కారుతున్నాయి తగ్గిపోయిన లాంతరు కాంతిలో చిన్న చిన్న వస్తువులు కూడా గోడలపైన నిడివైన నీడలు పరుస్తున్నాయి

సుధకు అంతా అయోమయంగా వుంది ఒక్కసారి తన యిల్లూ, తన బెడ్‌రూమూ, తన డన్‌లప్ బెడ్ గుర్తుకువచ్చి కళ్లు చెమర్చాయి ఏం ఖర్మ పట్టింది తనకి? అంతా స్వయంకృతం! డాడీ మాట విననందుకు తనకు తగిన శాస్తే జరిగింది. మళ్లీ నిద్రకోసం ప్రయత్నించి విఫలురాలైంది తర్వాత గట్టిగా నిట్టూర్చి గుడిసెనంతా పరిశీలనగా చూడసాగింది

మరి కాస్సేపటికి అవులిస్తూ ప్రక్కకు తిరిగి పడుకుంది అతడు నేలమీద పడుకునివున్నాడు క్రింద వేసుకున్న చిరుగులచాప కాళ్లక్రిందికి కూడా అందడంలేదు. తల క్రిందికి దిండులేదు. కప్పుకోను దుప్పటి లేదు కనీసం వొంటిపై షర్టూ, బనీను లేకుండా ఎలా నిద్రబోతున్నాడో?

ఎక్కడనుంచీ వచ్చిందోగానీ వొక పందికొక్కు పొయ్యి దగ్గరున్న మట్టికుండల్లో దూరి రభస ప్రారంభించింది బయట కప్పల బెకబెకలు విన్పిస్తున్నాయి. ఈదురగాలి చేస్తున్న శబ్దం ప్రళయం వచ్చేస్తున్న భ్రాంతిని కల్గిస్తూంది

'వానకు ఈ యిల్లు కూలిపోతుందేమో. ఈ గాలికి కప్పు ఎగిరిపోతుందేమో. ఈ రాత్రి తెల్లవారదుకాబోలు. ఇదే తన అంతిమ రాత్రి... ఈ గుడిసె కూలబోతోంది తన గుండె ఆగబోతూంది.. ఒన్, టు, త్రీ.' సుధ ఇబ్బందిగా కదిలి మళ్లీ అతనికేసి అసంకల్పితంగా చూడసాగింది

ఇంతలో పందికొక్కు అతని కాళ్లమీదుగా దొంతుల మధ్యకు పరుగెత్తింది అతడు వెల్లకిలా తిరిగి, ఒళ్ళు విరుచుకుని పెద్దగా మూల్గి నోరు తెరుచుకుని పడుకున్నాడు

'అయినా బయట ప్రళయభీకరంగా వర్షం కురుస్తుంటే ఇతడు మాత్రం ఎలా నిద్రపోతున్నాడు? ఇంకా మీసకట్టుకూడా ఏర్పడినట్టులేదు ఆ రాత్రి పెదవుల్ని కదిలిస్తూ ఎందుకో నవ్వుతున్నట్టున్నాడు. అస్సలు నిజంగానే నిద్రపోతున్నాడా? లేక నిద్ర నటిస్తున్నాడా?'

దొడ్డిలో మేకల గోల మొదలయింది లేస్తాడు కాబోలు. మళ్లీ మేకల మధ్య రాజీ కుదిరినట్టుంది అతని కళ్ళు అరమోడ్పులుగా వున్నాయి తననే చూస్తున్నాడా ఏం కొంపదీసి అతణ్ణి అలా చూస్తూనే విద్యుద్ఘాతం తిన్నదానిలా గజగజ వణికిపోయింది సుధ ఏదో దుర్వాసన వేస్తుంటే అంత వరకూ ఓ మూలకు విసిరేసిన దుప్పటిని కాళ్ల దగ్గరనుంచీ గొంతువరకూ లాక్కుంది ఆమెకు అరిచేతుల్లోనూ, అరికాళ్లలోనూ మెడక్రిందా గబగబ చెమట పట్టసాగింది బుగ్గల్లో ఆవిర్లు రేగాయి పెదవులు సన్నగా వొణికాయి

''తానేమో యిప్పుడు వంటింటి కుందేలు అతడు తలచుకుంటే వారించడం తన తరంగాదు అంతపనీ జరిగితే? అమ్మో, యింకేమైనావుందా?'

'అల్లాంటి ఉద్దేశమే వున్నవాడైతే యింత వరకూ ఎందుకు ఊరుకుంటాడు' 'చేతికి దొరికిన పిట్ట ఎలా తప్పించుకుంటుందన్న ధీమా ఏమో?'

ఆ తర్వాత సుధ బలవంతానైనా కంటిమీద రెప్పవేయలేకపోయింది సెకండ్లు. .నిముషాలు బరువుగా గడుస్తున్నాయి 'భగవంతుడా, ఎలాగయినా ఈ రాత్రి నిరపాయకరంగా తెల్లారేట్టుచూడు' అంటూ ఆమె మనసులో దేవుడిని ప్రార్థించింది తెల్లవారుజామున ఎప్పుడో మళ్లీ నిద్రపట్టినా గడిచిన ఆ రాత్రంతా జాగరణగానే తెల్లారింది

* * *

ఇది జరిగింది గతరాత్రైనా సుధ మనస్సుపై దాని తాలూకు భయంకర జ్ఞాపకాల ప్రభావం యింకా బలంగా వుంది

''ఇదేమిటండీ సుధాదేవిగారూ ఏదో అర్జంటు పనివున్నట్టుగా లోపలికొచ్చి నిద్రాసనం వేస్తున్నారా లేలే నువ్విలా అయినదానికీ, కానిదానికీ ముఖం ముడుచుకుని కూర్చుంటే నిన్ను సముదాయించడం మా తరంగాదు'' మాధవి పలకరింపుతో ఉలిక్కిపడ్డట్టుగా లేచి కూర్చొంది సుధ.

''అతగాడు వెళ్లిపోయాడా?'' భయం భయంగా ప్రశ్నించింది.

''ఆహాఁ ఎక్కడో పట్టె వెర్రి వెంగళప్పలా వున్నాడు ఇంతకూ మా మామయ్య కష్టపడి సంపాదించిన సొత్తు కాబట్టే మళ్లీ చేతికొచిచ్చింది అన్నట్టు కృష్ణతో అతనికేమన్నా ఇచ్చిపంపమని చెప్పాను భోజనం చేసి ముగ్గురమూ కేరమ్స్ ఆడుకుందాం ముందు నువ్వు నీ విషాద నాయికా వేషానికి స్వస్తిచెప్పి ముఖం కడుక్కో'' అంటూ సుధ చేయి












పుచ్చుకుని బంగాళానుంచీ పాత భవంతిలోకి లాక్కుపోయింది మాధవి

సుధకు ఉదయం తాను గూడా అతనికి డబ్బు యిచ్చిన సంగతి గుర్తుకొచ్చింది ఉదయం తాను లేచేసరికి అతడు, మరికొందరు సాయంతో రోడ్డు కడ్డంపడ్డ చెట్టును ఆవలికి లాగించేశాడు అందరూ కలిసి పది గజాలు తోయగానే కారు స్టార్టు అయింది

నిజానికి అతనివైపు చూడడానికి సుధకెందుకో మనస్కరించలేదు చూపులు ఎక్కడో పెట్టుకుని లాంఛనంగా కృతజ్ఞత చెప్పుతూ రెండు పది రూపాయల నోట్లను అతని చేతిలో కుక్కింది సుధ. అతడు తనను వారిస్తూ ఏదో చెప్పబోయాడు కారు స్టార్ట్ అయిన ఉత్సాహంతో తాను అతని మాటలను సరిగ్గా విన్పించుకున్నట్టులేదు

రేడియో డిస్టర్‌బెన్స్‌తో మళ్లీ ఈ లోకంలోకి వచ్చిపడింది సుధ అనౌన్సరు చేస్తున్న సైక్లోను సూచన అస్పష్టంగా విన్పిస్తోంది వర్షం మళ్లీ ఎక్కువైంది మహల్ గ్రామం ప్రెసిడెంటుగారి పాతమహిడీ రెండో అంతస్థు గాజు కిటికీలపై వాన జల్లు దబదబలాడుతున్న చప్పుడు విన్పిస్తూ వుంది.

*          *          *

ఆ రాత్రి ప్రెసిడెంటుగారి భవంతిలో గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టిన కొన్ని క్షణాల తర్వాత వీధి తలుపు తెరుచుకుంది

కృష్ణమూర్తి ఆందోళనగా "నాగయ్యా, నాగయ్యా" అని పిలుస్తూ వరండాలోకి వచ్చాడు వెనుకనే వచ్చిన రాజమ్మ "నాగయ్య, సందేళ కూతురింటికి పోయినాడయ్యా" అంది

"అయితే యిప్పుడెట్లా? సమయానికి నాన్నగారుకూడా ఊర్లోలేరే " ప్రశ్నార్థంగా చూశాడు కృష్ణమూర్తి

"మనిషి నెవరినైనా మల్లిమడుగు పంపిస్తే మునసామిని పిలుచుకొస్తాడు మునసామి మందిస్తే పదే పది నిముసాల్లో సమాళిస్తుంది" అంది రాజమ్మ

కృష్ణమూర్తి వీధిలైటు వేశాడు. వరండాలో ఓ మూల ఎవరో మనిషి నిద్రబోతు డడం జూచి దగ్గరికెళ్లి అతణ్ణి లేపాడు. అతడు సాయంత్రం సుధకు గొలుసు తెచ్చియిచ్చినవాడుగా గుర్తించడ తో "ఏమయ్యా! నువ్వింకా మీ వూరికి పోలేదా? సర్లే, ఈ వానలో అంత దూరం పోలేక పొయ్యుంటావు

## అతడి పేరు మనిషి

నువ్విప్పుడు ఉన్నపళంగా మల్లిమడుగు వెళ్లి— మునసామి తెల్సునా? తెలీకపోతే మంచోళ్ల మునసామి అని అడుగు ఊర్లో ఎవరైనా చెప్తారు అతడితో చెప్పి ప్రెసిడెంటు వాళ్లింట్లో ఎవర్నో తేలు కరచిందని, ఈడ్సుకురా దారి తెలుసుకదా ఊళ్లోదూరి, చెరువుకట్టదాటి, మడికయ్యలమీద పోతే అరమైలు వుండదు తే, లేచి బయల్దేరు ఇక్కడున్నట్టు రావాలి" అన్నాడు

కళ్లు నులుముకుంటున్న అతడు తెప్పరిల్లి "తేలా? నాకు తెలవని తేలు వైద్దమా? కొత్త కోట పెద్ద చెంగయ్య మా నాయనేగదా! మీకు తెలవదేమోగానీ ప్రెసిడెంటుగారికి మా నాయనమీద శానాగ్నాపకం" అన్నాడు

అతడలా అంటుండగానే రాజమ్మ దగ్గరికొచ్చి, ముందుకు వంగి, కళ్లు పెద్దవిజేసి అతనిచేసి జూస్తూ "ఏమబ్బోడా! నువ్వు పెద్ద చెంగయ్య కొమారుడా? మీ నాయన్ని గురించి మాకుతెల్నట్టు కొత్తంగా చెప్తావుండావే! ఈ పక్కుండే వాళ్లందురూ మీ నాయన్ను దీపంబెట్టి తలుసు కోవాల దనమంతరట్లా నిన్ను పెట్టుకోని మేము మల్లిమడుక్కొబోము మదరాసుకూ బోము ఎంత మంది మునుసాములైతే వొక చెంగయ్య అయ్యేది! కానీ బిరీన ఏం మందేస్తావో ఎయ్ బిడ్డ తల్లడిల్లి పోతావుంది" అంది

"బాటరీ ఒకటి తేండి. మందాకు పెరుక్కొస్తా" అన్నాడతను వెళ్లడానికి ఉద్యుక్తుడవుతూ.

> ## ఆవుపాల శ్రేష్టత
>
> ఆవుపాల నుండి అధిక రక్త పీడన వ్యాధిని తగ్గించే మందును తయారు చేయ వచ్చునని జపాను పరిశోధకులు నిరూపించారు ఆవుపాలలో కేసిక్ అనే ప్రొటీను ఉంటుంది. దీని నుండి సులభంగానూ, చౌకగానూ ఈ మందును తయారు చేయవచ్చు అధిక రక్త పీడన వ్యాధికి మందును కనుగొనేందుకు కొంతకాలంగా జపానులో పరిశోధనలు జరుగుతున్నాయి పాముల విషం కూడా రక్త పీడనాన్ని అరికట్టగలదని తేలింది

"ఏం ఆకో అది ఏక్కడబడితే అక్కడ దొరుకుతుందా?" అనుమానంగా అన్నాడు కృష్ణమూర్తి

"అరె అది ఈడలేకపోతే వదలాన్నా మావూరికన్నా పొయ్యి పెరక్కరానా అయిదు నిమసాల్లో వస్తా సూడండి—" రాజమ్మ తెచ్చిన బాటరీ తీసుకుని వర్షంలో తడుస్తూ చీకట్లో కలిసిపోయాడతను

రాజమ్మ అతడు పోయిన దిక్కుగా రెండు నిముషాలు చూసి చేతులెత్తి ఆకాశంకేసి నమస్కరిస్తూ "బగమంతుడుండాడు మనమెవిరికీ కీడు గోరినోల్లముగాము పెద్దచెంగయ్యంటె ఎటువంటోడు ఆయన చేతి మందుకు తిరుగుండాదా? ఒకసారైతే కొత్తకోట మాలోల్లకూ మాదిగోళ్లకూ పార్టీలొచ్చేసి కొంపనకగ్గి పెట్టేసుకుండిరి అప్పుడు కూడా మాదిగోళ్లకు మందులేదన్నాడా? దాంతోనే గదా మాలోల్లు ఆయన్ను కులం ఎలివేసేసిరి ఐతే కొండకిందన్నా యిల్లుకట్టుకున్నాడుగానీ పట్టిన పట్టు వొదిల్నాడా పెద చెంగయ్య మొన్నమొన్నటి దాకా వుండె పెద్దాయన అట్ట దర్మాత్ములు బూమ్మీద మల్ల పుడ్తారా? బతకలారా అయితే అటుమ టోని కడుపులో రత్నం పుట్టినాడుగదా " రాజమ్మ కొనసాగిస్తూనే ఉంది

కృష్ణమూర్తి లోపలికినడిచాడు సుధ మాధవి వొడిలో అచేతనంగా పడివుంది కాళ్ళూ చేతులూ చల్లబడ్డాయి "ఒంటిపేగు బిడ్డ అప్పుడే కాళ్లూ చేతులూ సలవలు గ్రమ్మతా వుండాయి" పట్టి జూస్తూ అంది రాజమ్మ

"ఏమని బయల్దేరిందో — అన్నీ గండాలే దీనికేమన్నా అయితే మామయ్యవాళ్లకు ఏంచెప్పాలి" మాధవి కళ్లనీళ్ళు పెట్టుకోసాగింది

మరో పదినిముషాలు గడియారం చప్పుడు మినహా మరే శబ్దమూలేదు మందాకు కోసం పోయినవాడు వున్నట్టుండి తలుపులు త్రోసుకుని లోపలికొచ్చేశాడు వస్తూనే రాజమ్మచేత తనకు కావలసిన వస్తువులు తెప్పించుకుని ఆకులుదంచి మందు తయారుజేసి మాధవికిచ్చి సుధచేత మింగించాడు కిరసన్ దీపంలో ఆకువాడ్చి కాలికికట్టు కట్టాడు అందరికీ ధైర్యంజెప్పి వరండాలోకొచ్చి హాల్లోకి చూస్తూ కూచొన్నాడు

పావుగంటకు సుధకు స్పృహ వచ్చింది మాధవి రెండు చేతుల్తోనూ సుధను చుట్టేస్తూ "నొప్పి తగ్గింది కదూ" అంది సుధ పెదవులపై నీరస గా ఒక చిరునవ్వు మెదిలింది




## డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**జి. వి. ఎ. — ఖమ్మం**

నా వయస్సు 30 సంవత్సరములు. పది సంవత్సరముల క్రితం నా శరీరములో ఎడమ భాగములో భరించలేని నెప్పి వచ్చినది. రెండు నెలల తదుపరి మైనర్ ఆపరేషన్ చేసి హిప్ జాయింట్ నుండి, ఎడమచేతి గూడ వెనుకప్రక్కనుండి చీము తీసారు మరలా రెండు సంవత్సరముల క్రితం అదేమాదిరి నెప్పి వచ్చినది నెల రోజుల తదుపరి హిప్ జాయింట్ నుండి చీము తీసారు ఈ జబ్బుని ఏమంటారో డాక్టర్లు చెప్పలేదు ఇప్పుడే బాధ లేదు ఇలాంటి జబ్బు మరలా రాకుండా వుండాలంటె ఏ మందులు ఎన్ని రోజులు వాడవలెనో, తీసుకో వలసిన జాగ్రత్తలు తెలుపప్రార్థన

★ దీనిని సెప్టిక్ ఆర్థ్రైటిస్ అని అంటారు. కొన్ని సందర్భాలలో కీళ్ళకి ట్యూబర్క్యులోసిస్ రోగం రావటంవల్ల యిలా జరిగే అవకాశం ఉంటుంది ఈ రోగానికి చికిత్స వైద్యులు ప్రత్యక్షంగా పరిశీలించి గాని నిర్ణయించటానికి వీలుపడదు అయితే వైద్యులు నిర్ణయించిన మందులను క్రమబద్ధంగా, వారు చెప్పినంత కాలపరిమితి వరకు తప్పకుండా వాడాలి

**సిహెచ్. జి. — చోడవరము**

లావుపాటి స్త్రీలకు ట్యూబెక్టమీ చేయుట కుదరదా ?

★ తప్పకుండా కుదురుతుంది ఏ శస్త్ర చికిత్సకైనా లావు—సన్నాలతో ప్రమేయంలేదు

**డి కె. ఆర్ — విశాఖపట్నం**

నాకు 25 సం॥లు. నా అంగంపై నున్న చర్మం వెనక్కి లాగినప్పుడు మూత్ర రంధ్రం వరకు వచ్చి ఆగిపోతుంది దీనివలన సంభోగానికి ఆటంకం అని కొందరు అంటున్నారు.

★ వారు చెప్పింది నిజమే ! మీరు వెంటనే సర్కమ్‌సిషన్ ఆపరేషన్ చేయించుకోవటం మంచిది

**యమ్. ఎస్. డి - కుప్పం**

ప్లాస్టిక్ సర్జరీ మద్రాసులో చికిత్స జరుగు చిరునామా తెలుప ప్రార్థన.

★ మద్రాసులోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లోగాని, స్టాన్లీ హాస్పిటల్‌లోగాని ఈ శస్త్ర చికిత్స చేయటం జరుగుతుంది

**ఎ. వి. కె. ఆర్. — కనిగిరి**

నా భార్యకి సుమారుగా ఒక సంవత్సరం ఆరు నెలల నుండి బహిష్టుకి ముందు 20 రోజుల నుంచి స్తనములలో గడ్డలు కట్టి, వాచి బాధగా ఉంటుంది ఒకొక్క నెలలో అయితే గుడ్డ స్పర్శ తగిలినా కూడా విపరీతమయిన బాధగా ఉంటుంది బహిష్టు అవగానే తగ్గి, గడ్డలన్నీ కరిగిపోయి మళ్ళీ 10వ రోజునుంచి ప్రారంభమవుతాయి ?

★ ఇలా మాస్టయిటిస్ రావటం హార్మోన్ల ప్రభావం వల్లనే అని నిపుణుల అభిప్రాయం ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ అనే రెండు హార్మోనులూ స్త్రీలలో సహజంగా ఉంటాయి వీటి ప్రమాణాలలో మార్పులు వస్తే ఇలా జరిగే అవకాశం ఉంటుంది చాలామటుకు వీటి ప్రమాణాలలోని అవకతవకలు తాత్కాలికమే! కొన్ని నెలల తర్వాత స్వభావ సిద్ధంగా మార్పు వస్తుంది కొందరికి మాత్రం లేడిడాక్టర్లు హార్మోన్లు వాడటం జరుగుతుంది

**సి. వి ఆర్. - రుస్తుంబాదా**

నాకు ఇప్పుడు 22 ఏళ్ళు నాలుగేళ్ళ క్రితం నేను అనుకోని పరిస్థితులలో మాకు తెలిసిన ఒకావిడతో సంబంధం ఏర్పడింది తర్వాత అయిదు రోజులకి అంగం నెప్పి అనిపించి డాక్టర్‌కి చూపించాను పెనిడ్యూర్ ఇంజక్షన్ చేశారు అయినా ఇప్పటికీ జబ్బు లోన ఉండి బాధిస్తోంది నాకు పెళ్ళి అయితే ఈ వ్యాధి భార్యకు కూడా సంక్రమిస్తుందా ?

★ అంగంమీద కురుపులు మొదలయినవి ఉంటే వాటినుంచి వచ్చే ద్రవాన్ని పరిశీలించటం, రక్తపరీక్ష చేయించుకోవటం ద్వారా రోగ నిర్ధారణ జరుగుతుంది తర్వాత పూర్తి కోర్సు మందులు వాడాలి సుఖరోగాలు అయిదు విధాలు వాటన్నిటికీ చికిత్స వేరు పెనిడ్యూర్ సిఫిలిస్‌కీ, గొనోరియాకి మాత్రమే పనిచేస్తుంది ★

---

మాధవి లేచి చరచరా ద్వారం దగ్గరికెళ్ళి అక్కడ కూర్చున్న అతనితో ''నిజంగా నువ్వెవరో మాపాలిటి దేవుడిలా వచ్చావు సాయంత్రం పోయిన మా నగ' నిచ్చినందుకు గాదుగానే యిప్పుడు మా ప్రాణాధికమ్మైన మా సుధను కాపాడినందుకు నీ ఋణం ఎలా తీర్చుకోవాలో మా కర్థం గాడవంలేదు ఉండుండు ఇప్పుడేవస్తాను'' అంటూ ఇంటిలోపలికి దూసుకుపోయింది

మరికొద్దిసేపట్లో అతని ముందు వొక గాజుల చేయి, అందులో రెపరెపలాడే నోట్లు ప్రత్యక్షమయ్యాయి అతడు దిగ్గున తలఎత్తి గబగబ ప్రక్కకు జరిగి నిలుచున్నాడు

''ఎందుకు ? ఎందుకు నాకు మళ్ళా దుడ్డు యిస్తావుండారు ? మేము ఈ మందిచ్చినదానికి దుడ్డు తీసుకోము ఈ ఆకును నేనేమన్నా కొనుక్కొస్తినా ! మన బాట పక్కనుండే ఆకే అయితే మందు ఎవుడంటే వాడిస్తే పనిచేయదు మా నాయనా యిది నేర్పించిన బైరాగి కొన్ని కండిసన్లు బెట్టినాడు ఈ మందిచ్చినదానికి ఎవరి దగ్గరా నయా పైస దీసుకోగూడదు యిది యిచ్చిన తర్వాల పర ఆడదాని సెయ్యి తాకగూడదు ఒకేళ యిందుకు విరుద్ధంగా సెయ్యాలంటే దీన్ని ఎవురికైనా ఒప్పజెప్పాల ... మా నాయన బతికినంతకాలము అంత ఖరట్టుగానే వున్నాడు నేను కూడా యింతవరకూ ఫర్వాలేదు అయినా మీరిప్పటికే నాకు దుడ్డిచ్చుండారు ఎందుకు ? నేనే పొద్దున్నా మీం కూలిజేస్తినా? మీ యింట్లో సేద్దానికుండానా? ఎందుకు నాకు మళ్ళా దుడ్డిస్తావుండారు బాట్లో ఆకు—ఇంట్లో రోలు—సేతిలో పని—ఎందుకని మళ్ళా నాకు దుడ్డు యిస్తావుండారు వొద్దొద్దు నేను మీకాడ నయాపైసా దీసుకోను'' అంటూ ఆగి అతడు స్తంభం దగ్గర చేరగిలబడ్డాడు

ఇల్లంతా నిశ్శబ్దంగావుంది రాజమ్మ కళ్ళు తడుముకుంటూ ఆకులు దంచినచోట శుభ్రం చేయ సాగింది సుధ కళ్ళనీళ్ళు పెట్టుకుంది చెత్తను వీధిలో పారబోసి ''ఇదేదో కాగితం మొబ్బులో ఆకుల్తో బాటూ దంచేసుండావు సూడు'' అంటూ అతని చేతికొక కాగితం ముక్కనిచ్చి రాజమ్మ యింట్లోకి నడిచింది

తడిసి వుండ చుట్టుకుపోయి, ముక్కలు ముక్కలుగా నలగగొట్టబడిన ఆ కాగితం వుండను విప్పి చూశాడతను తర్వాత నొక పెడనవ్వు నవ్వి దాన్ని తిరిగి నలిపి వీధిలోకి గిరవాటేశాడు రూపాయి నోట్లున్న జేబులోనే మందాకు కోసుకొచ్చాడు కాబోలు — నోట్లు కూడా ఆకుల్తో బాటే దంచబడ్డాయి అది చినిగిన పది రూపాయల నోటు తాలూకు ముక్క

ఇంట్లోకి చూశాడు. సుధ దీనాతిదీనంగా తనకేసి చూస్తూవుంది దాంతో తానేమైనా నిష్ఠూరం మాట్లాడేమోనన్న సందేహం కల్గింది అతనికి ''మీకంతగా నాకేమైనా పెట్టాలనిపిస్తే ఇంత అన్నం పెట్టించండి నిన్న పొద్దున్న తిన్న అన్నమే ఈ వారసం పున్నాన పగులంతా కోమిటోళ్ళ సత్రంలో గొంతు కూసోనుంటి రాత్తిరి మనింటికాడ ఎవురన్నా బయటకొస్తారేమోనని దీపాలు ఆర్పేదాకా సూస్తావుంటి చుట్టాలొచ్చింది గద ఎవరికీ తీరుబాటు లయినట్టు లేదు ఈ పొద్దు నాకూ, నా మేకలకూ కూడా ఉపాసమే ఏదన్నా అంత తిని వాన తగ్గినాక మా వూరికి పోతాను'' అన్నాడు

చెళ్ళుమని చెంపదెబ్బ కొట్టినట్టుగా సుధకు రెండు దృశ్యాలు స్ఫురించాయి ఒకటి — అనామకురా

# కొత్తగొంతులు

టి.యల్. కాంతారావు

## ఆంతర్యం

సాహిత్య పరంగా సమాజ పరంగా ఈ కాలం సంఘర్షణల కూడలి సమాజ వ్యవస్థలో జీవన గమనానికి అనేక భావాలూ, సిద్ధాంతాలూ మార్గదర్శకంగా ఉన్నాయి జీవిత విలువలు, సంప్రదాయాలు మునపటికంటె ఇప్పుడు భిన్నంగా కనబడుతున్నాయి. నిన్నతో నేడు ఘర్షణ పడుతున్నది వ్యక్తి మరొక వ్యక్తితో, సంఘంతో చివరకు తనతో తాను కూడా ఘర్షణ పడుతున్నాడు ఈనాటి వ్యవస్థలో కళలూ, జీవితమూ వ్యాపారమైపోయింది ఎటుచూసినా అశాంతి, అలజడి, ఆవేదన ప్రశాంతి, స్థిరత్వం, సంయమనం. సుఖజీవనం ఎక్కలేని మెట్లుగా మిగిలిపోయాయి

సంఘం, సాహిత్యం వాస్తవంలో వేరు వేరు వ్యవస్థలుగా కనబడినా ఒకదానికొకటి దూరంకాదు సంఘం అవ్యవస్థితమైనప్పుడు సాహిత్యం కూడా అవ్యవస్థిత మవుతుందని కొత్తగా చెప్పవలసిన అవసరంలేదు వ్యవస్థలో రాజకీయాలు సాహిత్యంలో ప్రతి ఫలిస్తాయి రాజకీయాల్లో సాహిత్యం ఉండదు సాహిత్యంలో రాజకీయాలుంటాయి

కవిత్వంలో అనేక కొత్త గొంతులు వినిపిస్తున్నాయి ఈ గొంతుల్లో కోయిల కంఠాలు, వ్యాఘ్ర గర్జనలు, సింహనాదాలు ఉన్నాయి ఏ గొంతుకకు ఆ గొంతుకే ప్రత్యేకత ప్రతిధ్వనుల కంటె ధ్వనులే ఎక్కువ ఈనాటి గందరగోళంలో, పిచ్చి అరుపుల్లో, చావుకేకల్లో ఈ గొంతులను వినిపించుకొనటమూ, పట్టించుకొనటమూ కూడా కష్టమే అవుతున్నది

భావకవితోద్యమం, అభ్యుదయ కవితోద్యమం దిగంబర కవితోద్యమం, విప్లవ కవితోద్యమాలు తెలుగుగడ్డమీద వాటిప్రాణధాతువులనువిరజిమ్మాయి ఇవిగాక సర్రియలిజం, సింబాలిజం, అనుభూతివాదం పేర్లతో కొత్త కవిత్వం గతంలో వచ్చింది, ఇప్పుడు చెదురు మదురుగా వస్తోంది యువతరాన్ని మినీ కవిత్వం ఎక్కువగా ఆకర్షిస్తోంది కాగా ఈ కవితను పత్రికలు ఎక్కువగా ఆదరిస్తున్నాయి ఒకనాడు కొత్త కవిత్వంలోకి అడుగుపెట్టే ప్రతివాడూ వచన కవిత్వాన్ని రాసినట్లుగానే ఇవాళ కవిత్వంలోకి ప్రవేశిస్తున్న ప్రతి ఒక్క యువకుడూ మినీ కవిత్వాన్నే చేబడుతున్నాడు ఇక్కడ ఒక్క మాట చెప్పాలి మినీ కవిత్వం కవితారంగ ప్రవేశానికి ఒక సాధనం అయితే కావచ్చుకాని అదే పరమార్థంకాదు ఇదివరకే ఎస్టాబ్లిష్ అయిన కవుల సంగతి వేరు ఇప్పటి యువకవుల్లో ఎంతో కల్పనా చమత్కృతి ఉన్నది భావ వైవిధ్యమున్నది సంఘ జీవితం పట్ల ఒక అభిప్రాయమున్నది వీటిని వ్యక్తీకరించే పద్ధతి అభ్యాసంవలన, ఉత్పన్నతవలన సాధించవలసి ఉంటుంది ఆధునిక కవిత్వం రాయడానికి ఆధునిక కవిత్వం ఒక్కటే చదివితే చాలును అనే మాట యువతరాన్ని పెడదారి పట్టించే మాట కవిత్వంలో అనేక అంశాలు ముడిపడి ఉంటాయి రాజకీయాలు, చరిత్ర, మనస్తత్వ శాస్త్రం, విజ్ఞానశాస్త్రం, ఆర్థికశాస్త్రంఇంకా అనేక శాస్త్రాలు అధ్యయనం చెయ్యవలసిన అవసరం ఉంటుంది ఇవేవీ పట్టించుకొనకుండా, పూర్వ సాహిత్య పరనం లేకుండా కవిత్వం రాయటం చీకట్లో తముళ్లాడుకోవటం లాంటిది అజంతా చెప్పినట్లు అక్షరం బలి కోరుతుంది అపారమైన జీవితానుభవం ఉంటేతప్ప జీవించే కవిత్వం రాయలేం




ఈకాలంలో నవలా సాహిత్యానికున్న పాపులారిటీ మరో సాహిత్య ప్రక్రియకులేదు కాని యువకుల్లో మాత్రం కవిత్వానికి మంచి ఆదరణ ఉన్నట్లు మనం చూస్తాం ఈతరం యువకులకు కించిత్ పూర్వ తరం కవిత్వంలో సాధించిందీ, ఈతరం సాధిస్తున్నది చెప్పటం నా ధ్యేయంగా పెట్టుకున్నాను ఒక తరం తన జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళిపోయింది మరో తరం తెరమరుక్కి పోవటానికి సిద్ధంగా ఉన్నది ఇంకో తరం తన కవిత్వంలో తన శక్తిసామర్థ్యాలను చూపించటానికి ముందుకురుకుచున్నది ఈ కాలం మూడుతరాల ముప్పేటగా పెనవేసుకొని ఉన్నది ఈ మూడుతరాల ఆంతర్యం ఏ విధంగా ప్రతిఫలించిందీ ఆటనుంచీ సాహిత్యాన్ని నిలకడగా అధ్యయనంచేస్తున్న వారందరకూ తెలిసిందే

ఇది సమీక్షాకాదు విమర్శాకాదు ఈనాటి కవిత్వాన్ని గూర్చి ఏమాత్రం అభిప్రాయంలేని, కవిత్వమంటే ఇష్టమున్న యువకులకూ, సాధారణ పాఠకులకూ ఒక అభిప్రాయాన్ని ఏర్పరచే ప్రయత్నం మాత్రమే నేను చేయదల్చుకున్నాను. ఈ రచన ఏ కొద్దిమంది పాఠకులకుపకరించినా అదే దీని సార్థకతగా భావిస్తాను ★

---

లైన తాను అతని గుడిసె కెళ్ళడం, అతడు తనను ఆదరించిన తీరు, రెండు — తనకు ఉపకారం చేసే ఉద్దేశంతో అతడు ఈ మేడకు రావడం, తాము అతణ్ని సత్కరించిన తీరు.

ముక్కూ, మొఖం తెలియని తనకు అతడు అన్నం పెట్టాడు బట్టలిచ్చాడు అతను చాపమీద పడుకుని తనకు మంచం వేశాడు ఈ రోజు ఈ చీకటిలో, ఈ వర్షంలో తనవారెవరూ తెగించి తనకోసం అడుగు ముందుకు పెట్టలేని పరిస్థితిలో మళ్లీ తనకు ప్రాణదానం చేశాడు తానేమి చేసిందని అతడిదంతా చేశాడు ? అతడు యింత చేసినందుకు

## అతడి పేరు మనిషి

తాను అతనికి ఏం చేయగల్గింది ?

అతడు తనకోసం వర్షంలో అంత దూరం నడిచివస్తే అతనికి పట్టెడన్నం పెట్టిందా ? పడుకోను యింత చోటు యిచ్చిందా ? కనీసం కృతజ్ఞతాపూర్వకంగా ఒక మాట మాటాడిందా ? ఆశ్రయం యిచ్చి అన్నం పెట్టిన అతని సౌజన్యాన్ని, పారబోసుకున్న నగను తెచ్చియిచ్చిన అతని నిజాయితీని, చివరకు తనకు ప్రాణదానం చేసిన అతని మానవత్వాన్నికి కూడా తాను వెలకట్టింది యితణ్నే జూసేనా గత రాత్రి తాను అన్ని రకాలుగా అనుమానించింది ? తానూ ఒక మనిషేనా ? తానొక మోడు, బండరాయి, స్టుపిట్, యిడియట్ ! సుధ ఏడుపు నాపుకుంటూ వీధి గుమ్మం వరకూ నడచిపోయింది

రాజమ్మ అతని ముందు విస్తరివేసి అన్నం పెడుతోంది. తలవాల్చుకుని బురద బురదగా వున్న అరుగుపై మిడికాళ్లమీద కూచొని వున్నాడు అంత వరకూ దూరంగా పడుకున్న కుక్క అతని దగ్గరికొచ్చి తోకాడించసాగింది.

"చివరకు కుక్కకు పడేసినట్లు నీకు యింత అన్నం పడేస్తున్నాంగదూ" భోరున ఏడ్చేస్తూ ఆమె అతని జబ్బ పుచ్చుకుని హాల్లోకి లాక్కువచ్చింది అందరూ తనకేసి విస్తుబోయి చూస్తున్నారు సుధ మళ్లీ ఒక స్థిరమైన నిర్ణయానికి వచ్చిన దానికి మల్లే అతన్నిడైనింగ్‌హాల్లోకి లాక్కుపోయింది ★